జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 24 మే 2026 పేజీలు : 14



2 లో..

## భార్య, ప్రియుడితో కలిసి భర్త హత్య

# భూముల మార్కెట్ విలువల సవరణ

# ప్రక్రియను పారదర్శకంగా గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను తెలిపారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంపై హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్, అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు రెవెన్యూ లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఈ సవరణలు ఉంటాయని పేర్కొన్నారు. అంతకుముందు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నా మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మే 28 నాటికి మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ పాల్గొన్నారు.



## తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

**రైతు పండించిన ప్రతిజ్ఞ కొనుగోలు చేస్తాం**

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**ఆర్డీవోతో కలిసి ఐకెపి కేంద్రాల తనిఖీ**

**మిర్యాలగూడ, మే 23,( ప్రజాజ్యోతి ):**

తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) హెచ్చరించారు. శనివారం ఆర్డిఓ రమణారెడ్డి తో కలిసి మాడుగుల పల్లి మండలం లోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలను ...మిగతా 2లో

## ప్రత్యేక నిధులు కేటాయించాలి

**ఆలేరు మే 23 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని యాదగిరిగుట్ట పర్యాటనాలో భాగంగా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి కోరారు ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తారని ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, తదితరులు ఉన్నారు



# యువతకు ప్రభుత్వం విస్తృత అవకాశాలు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

2






2

## పేదింటి పెండ్లికి ఆసరా... కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

# భార్య, ప్రియుడితో కలిసి భర్త హత్య

### ప్రమాదంగా చిత్రీకరించి తప్పుదారి పట్టించే యత్నం

### చందంపేట పోలీసుల చాకచక్యంతో వెలుగులోకి సంచలన నిజాలు

**చందంపేట, మే 23, (ప్రజాజ్యోతి):**

చందంపేట మండలం బిల్డింగ్ తండాకు చెందిన రమావత్ నర్సింహా (51) హత్య కేసును పోలీసులు ఛేదించారు. రోడ్డు ప్రమాదంగా కనిపించిన ఈ ఘటన వెనుక భార్య, ఆమె ప్రియుడు, అక్క కలిసి పన్నిన కుట్ర వెలుగులోకి రావడంతో స్థానికంగా సంచలనం రేగింది. పోలీసుల వివరాల ప్రకారం.. తేది 19-05-2026న తెల్దావరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పక్కన నర్సింహా తన మోటార్ సైకిల్‌తో కిందపడి మృతదేహంగా కనిపించాడు. సమాచారం అందుకున్న చందంపేట ఎస్ఐ లోకేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతుడి కుమారుడు రమావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రాథమికంగా ఇది రోడ్డు ప్రమాదంగా కనిపించినప్పటికీ, పోలీసులు పలు కోణాల్లో విచారణ కొనసాగించారు.ఈ క్రమంలో మృతుడి రెండో భార్య రమావత్ జ్యోతిపై అనుమానం రావడంతో డిండి సీఐ బీసన్న కేసును స్వీకరించి విచారణ చేపట్టారు.విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రమావత్ జ్యోతి తన అక్క రమావత్ లక్ష్మి, ప్రియుడు నేనావత్ రాజుతో కలిసి ముందస్తు ప్రణాళిక ప్రకారం నర్సింహను హత్య చేసినట్లు అంగీకరించింది. నిందితులు నర్సింహను కోరుట్ల శివారుకు తీసుకెళ్లి మద్యం తాగించి, అనంతరం నోరు, ముక్కు మూసి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు.అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహాన్ని మోటార్ సైకిల్ పక్కన పడవేసి సీన్ క్రియేట్ చేసినట్లు తెలిపారు. అలాగే మృతుడిపై గతంలో ఉన్న బ్యాటరీ దొంగతనాల కేసులను ఆసరాగా తీసుకుని, ఘటన స్థలంలో ట్రాక్టర్ బ్యాటరీ, పానర్ ఉంచి ప్రమాదంగా నమ్మించే ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు.పోలీసులు సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలు, స్థానిక సమాచారం ఆధారంగా విచారణ వేగవంతం చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో పోలీసులు ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు, ట్రాక్టర్ బ్యాటరీ, పానర్, రాయల్ స్టాగ్ ఖాళీ క్వార్టర్ సీసా, ఎల్ఐసీ ఇన్సూరెన్స్ బాండ్‌ను స్వాధీనం చేసుకున్నారు.డీఎస్పీ పర్యవేక్షణలో డిండి సీఐ బీసన్న, చందంపేట ఎస్ఐ లోకేష్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తదితర పోలీసులు కేసును సమర్థవంతంగా ఛేదించగా, జిల్లా ఎస్పీ పోలీసు బృందాన్ని అభినందించారు.

# పేదింటి పెండ్లి కి ఆసరా... కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**మిర్యాలగూడ, మే 23, ( ప్రజాజ్యోతి ):**

పేదింటి పెండ్లి కి ప్రభుత్వం ఇస్తున్న చేయూత కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ మండల పరిధిలోనీ గ్రామాలకు చెందిన సుమారు 20 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి, తహసీల్దార్ పి. శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె. బసవయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆవుల పీతంబర్ రెడ్డి, కట్టేబోయిన రాంలింగయ్య యాదవ్, జె. లింగయ్య, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

### రైతు పండించిన ప్రతిజ్ఞ కొనుగోలు చేస్తాం - ఎమ్మెల్యే బిఎల్ఆర్

### ఆర్డీవో తో కలిసి ఐకెపి కేంద్రాల తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో ఉన్న వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకాలను ఆయన క్షేత్రస్థాయిలో



పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చిన స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి గానే ఉంటుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రైతుల పండించిన ప్రతి గింజను మద్దతులతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఐకెపి సెంటర్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా తరుగు పేరిట రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. తూకాల విషయంలో ఇలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఆదేశించారు. ఆయన వెంట ఐకెపి ఎపి వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# యువతకు ప్రభుత్వం విస్తృత అవకాశాలు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

యువత స్వయం వారి కాళ్లపై వారు నిలబడేందుకు ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రాధాన్యత ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా చేపట్టిన యువజన వారోత్సవంలో యువతకు ప్రభుత్వం విస్తృత అవకాశాలు కల్పించిందని అన్నారు. శనివారం ఉదయాదిత్య భవన్ లో సీఎం కప్ క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసి, జాబ్ మేళాలో ఎంపికైన యువతకు నియమకాపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో 25 నుంచి 30 ఏళ్ల మధ్య యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని, యువతే దేశానికి గొప్ప వనరు అని అన్నారు. యువత స్వయం సమృద్ధిగా నిలబడేందుకు ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం పెంచే ఉద్దేశంతో"ఫిట్ తెలంగాణ "కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నల్గొండలో న్యాక్ సెంటర్,సెట్విన్ సెంటర్ ఇందిరా మహిళా శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు కెరీర్ మరియు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. వ్యాపారం ప్రారంభించాలనుకునే యువతకు ఎంఎస్ఎంఈ ద్వారా రూ.1 కోటి నుంచి రూ.5 కోట్ల వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. యువత సమాజ అవసరాలను అర్థం చేసుకుని నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా ఫైనాన్స్ డిసిప్లిన్ అవసరమని, ఎంత పొదుపు చేశాం, ఎంత ఖర్చు చేశాం అనే విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, చాటింగ్ వంటి వాటిపై సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగంలో ఉన్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎం కప్ క్రీడలలో రాష్ట్ర స్థాయిలో తొలి స్థానం సాధించిన హాకీ జట్టును కలెక్టర్ అభినందించారు. అలాగే కిక్ బాక్సింగ్, అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్ తదితర క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోచ్ శంభు లింగం వివిధ కోచ్ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన: సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

## త్వరలో తిమ్మాపురం గ్రామానికి నిధులు మంజూరు చేస్తాం

## ముంపునకు గురి అయిన తిమ్మాపురం గ్రామస్థులను పూర్తిగా ఆదుకుంటాం

## గ్రామస్థులు ఎవ్వరు అధైర్య పడకండి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**భువనగిరి,మే 23(ప్రజాజ్యోతి)**

యాదాద్రి పర్యటనకు పలు అభివృద్ధి,కార్యక్రమాల శంకుస్థాపనకొరకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు,ఎనుముల రేవంత్ రెడ్డి ని,భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో బిఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ముఖ్యమంత్రి కి బస్వపూర్ రిజర్వాయర్ లో బిఎన్ తిమ్మాపురం,గ్రామ పంట భూములతో పాటు స్థిర నివాసాలైన,ఇండ్ల ను సైతం కోల్పోయి,సర్వస్వం కోల్పోతు న్నామని,తెలుపుతూ,మా
ఊరి ప్రజలకు,రావలసిన ఇండ్ల నష్ట పరిహారం మరియు ఆర్అండ్ఆర్ కాలనీ అభివృద్ధి నిధులు,134 కోట్లుమంజూరు చేస్తే,మాకు కేటాయించిన ఆర్అండ్ఆర్ కాలనిలో పూర్తి స్థాయి లో ఇండ్లను నిర్మించు కుంటామని,మరియు ఆర్,అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులు కూడా పూర్తవు తాయని ముఖ్య మంత్రి కి వివరిం చారు.అదే విధంగా,నూతన ఆర్అండ్ఆర్ కాలనిలో కూడా మౌలిక వసతులు రోడ్లు,మంచినీరు, డ్రైనేజీ,స్కూల్ బిల్డింగ్ నిర్మాణాలు అన్ని ఏర్పాట్లు చేసి,కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో తిమ్మాపురం నష్ట పరిహారం విడుదల చేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి నష్టపరిహారాన్ని త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మరియు నిరంతరం బిఎన్ తిమ్మా పురం నష్టపరిహారనికై అహర్నిశలు కృషి చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి కి బిఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు....

# అగ్ని ప్రమాదంలో మోటర్లు స్టార్టర్లు దగ్ధం



**మోత్కూరు, మే 23 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో మోటార్లు, స్టార్టర్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన బరిగెల పుల్లయ్య, హేమలతకు చెందిన వరి పొలం సమీపంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వ్యవసాయ బావి వద్ద ఉన్న కరెంటు మోటర్, స్టాటర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం...సుమారు కిలోమీటర్ దూరంలో ఎవరో ఆకతాయిగా వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో గాలికి మంటలు వేగంగా వ్యాపించి పుల్లయ్య, హేమలత పొలం వరకు చేరుకున్నాయి. దీంతో వ్యవసాయ బావి వద్ద ఉన్న విద్యుత్ మోటర్, స్టాటర్, కేబుల్ వైర్ మంటల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.1 లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతులు తెలిపారు. మంటలను గమనించిన స్థానిక రైతులు, గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చారని తెలిపారు.

# నియోజకవర్గ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

## ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన తుంగతుర్తి సర్పంచ్ సాయిబాబా

**తుంగతుర్తి, మే 23,(ప్రజా జ్యోతి):**

మారుమూల నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తి లో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ.... తుంగతుర్తి ప్రాంతంలోని 11 మండలాలకు కలిపి కేవలం ఒక్కటే అగ్నిమాపక కేంద్రం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్ వచ్చేలోపే అనేక కుటుంబాలు ప్రాణ నష్టం, భారీ ఆస్తి నష్టాలను ఎదుర్కొంటున్నాయని, ప్రస్తుతం అగ్నిమాపక కేంద్రం దూర ప్రాంతంలో ఉండటం వల్ల సంఘటన స్థలానికి చేరుకోవడానికి గంట నుండి రెండు గంటల సమయం పడుతోందని అప్పటికే భారీ నష్టం జరిగిపోతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో నాలుగు గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వాణిజ్య సముదాయాలు మరియు నివాస ప్రాంతాలు విస్తరించాయని,ఈ పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, విద్యార్థుల భద్రత, ఆస్తుల రక్షణ కోసం తుంగతుర్తిలో ప్రత్యేక అగ్నిమాపక కేంద్రం అత్యంత అవసరమని పేర్కొన్నారు.



# రైతుల హరిగోసలు చూడండి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్



**ఆలేరు మే 23 ప్రజా జ్యోతి**

ఐకెపి సెంటర్ల వద్ద దాదాపు రెండు నెలలు కావస్తున్న రైతుల యొక్క పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తూ రైతులను అరిగోసలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఐకెపి సెంటర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టకు వస్తున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో రైతుల కల్లాల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేష్, డైరెక్టర్ ఆరె మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, రాజబోయిన కొండల్, రఘుపతి రెడ్డి, వార్డు సభ్యులు మల్లేష్ ,సంపత్, వెంకటేష్, భాస్కర్, పరమేష్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ లో "అక్షర" విద్యార్థినికి స్టేట్ 195 వ ర్యాంకు

**మోత్కూరు, మే 23 (ప్రజా జ్యోతి):**

పాలీసెట్ (పాలిటెక్నిక్) - 2026 ఫలితాలలో మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన అక్షర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని బి.భానుష్క స్టేట్ 195 ర్యాంక్ సాధించింది, ఈ సందర్భంగా అక్షర డైరెక్టర్లు ఎం.రాజిరెడ్డి , శివాని, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని అభినందించారు . ఈ సందర్భంగా అక్షర డైరెక్టర్లు మాట్లాడుతూ మోత్కూర్ లోనీ అక్షర విద్యార్థిని , విద్యార్థులు ప్రతి ఎగ్జామ్లో స్టేట్ ర్యాంకులు సాధిస్తూ మోత్కూర్ కి మంచి గుర్తింపు తెస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకు తెచ్చుకున్న బానుష్కకు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, తోటి స్నేహితులు అభినందనలు తెలిపారు.



# సామిల్ టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

## అసోసియేషన్ అధ్యక్షుడిగా చెన్నమల్లు నరసింహ చారి ఏకగ్రీవ ఎన్నిక

**కోదాడ టౌన్, మే 23 (ప్రజా జ్యోతి):**

ది కోదాడ సామిల్ అండ్ టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చెన్నమల్లు నరసింహచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కోదాడలోని శ్రీ వెంకటేశ్వర సామిల్, టింబర్ డిపో నందు సంఘ సీనియర్ నాయకులు గొల్లపల్లి అనిల్ అధ్యక్షతన అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
?అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి వేణు, కోశాధికారిగా గొల్లపల్లి బాలకృష్ణలతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎ , కె.శంకర్, లక్ష్మణ్,భరత్ పటేల్, శివ,రంజిత్ లు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నరసింహచారి మాట్లాడుతూ సామిల్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ





కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్,సుభాని, జగదీష్, మేళ్ళచెరవు అనిల్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

రామన్నపేట, మే 23 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి



స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి గుండాల నరసింహ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, భమిటిక శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్,పిట్ట రామ్ రెడ్డి,ఉపసర్పంచ్ మోటే రమేష్, మోటే మహేష్, ఎండి నాసర్, సాల్వేరు అశోక్, దిండిగల సత్తయ్య,వనం చంద్రశేఖర్, సంగిశెట్టి సుదర్శన్,అయ్యాడపు నర్సిరెడ్డి,ఎండి అక్రమ్, గోదాసు శ్రీమన్నారాయణ, బత్తుల నవీన్ ఎ పరమేశ కుమార్, కొండ శేఖర్, గోగు హరిబాబు, నక్క యాదయ్య, మల్లం మల్లేష్,ఎండి రిజ్వాన్, ఎండి జానీ, చింతల కృష్ణ, చల్ల సత్య ప్రకాష్, మధ్యపురి ఐలయ్య, మేడి శంకరయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అప్పులు చేసి గ్రామాలు అభివృద్ధి చేశాం.. బిల్లులు ఇవ్వండి

**– పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్‌ల ఆవేదన..**

**– జూన్ 1న సీఎం క్యాంపు ఆఫీస్ ముట్టడికి పిలుపు**

**భూదాన్ పోచంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి)**



గ్రామాల అభివృద్ధి కోసం స్వంత ఆస్తులు తాకట్టు పెట్టి, అప్పులు చేసి పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు ఇప్పటికీ బిల్లులు అందకపోవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసిన పనులకు న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ జూన్ 1న హైదరాబాద్‌లో సీఎం క్యాంపు ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్దగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మన్నే పద్మారెడ్డి మాట్లాడుతూ.. "గ్రామాలు బాగుపడాలని రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి వంటి పనులు, వివిధ అభివృద్ధి పనులు చేశాం. ప్రభుత్వ నిధులు వస్తాయని నమ్మి వ్యక్తిగతంగా అప్పులు తెచ్చాం. కానీ ఐదేళ్లు గడిచినా బిల్లులు రావడం లేదు. అప్పుల భారంతో ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి" అని వేదన వ్యక్తం చేశారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాల అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన సర్పంచ్‌లను ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు చెల్లించి మాజీ సర్పంచ్‌లకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే జూన్ 1న భారీ ఎత్తున హైదరాబాద్ చేరుకుని సీఎం క్యాంపు ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్ గౌడ్, నోముల ఎల్లారెడ్డి, యాకారి రేణుక నర్సింగ్ రావు, వెంకటేష్ తదితరులు పాల్గొని ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# బైకుపై వెళ్తూ వృద్ధుడు మృతి

**చౌటుప్పల్ మే 23 ( ప్రజా జ్యోతి ):**

బైకుపై వెళ్తుండగా అకస్మాత్తుగా కళ్లుతిరిగి పడిపోవడంతో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మందోల్లగూడెం గ్రామానికి చెందిన కార్పెంటర్ దేవరకొండ శంకరయ్య(65) శనివారం పని నిమిత్తం చౌటుప్పల్ వచ్చి తిరిగి వెళ్తుండగా లింగారెడ్డిగూడెం సమీపంలో అస్వస్థతకు గురయ్యాడు. కళ్లుతిరుగుతున్నాయని మనుమడు మణికంఠకు చెప్పి బైక్ పక్కకు ఆపగా స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుమారుడు శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



# కరువు నేలలో బంగారు పంటలు పండించిన రైతులకు ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి)**

మండలంలోని అంతమ్మగూడెంలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో యాసంగి సీజన్‌లో ఎకరాకు 100 నుంచి 110 బస్తాల వరకు దిగుబడి సాధించిన సుమారు 15 మంది రైతులను సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంతమైన అంతమ్మగూడెంలో రైతులు కష్టపడి అధిక దిగుబడి సాధించడం అభినందనీయమన్నారు. వర్షాలు బాగా పడటంతో మంచి పంట వచ్చిందని తెలిపారు. మెహర్‌నగర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందిస్తే మరింత సాగు విస్తీర్ణం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండ మురహరి, వార్డు సభ్యులు వల్లూరి అండాలు కుమార్, రావుల కవిత పాండు, రావుల రఘు, రావుల లింగస్వామి, రావుల రవి, చందన శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల తిరుమలేష్, వైస్ చైర్మన్ వస్పరి జహంగీర్, రావుల పావని, వస్పరి నవీన్, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా 'యువ కార్నివాల్-2026'



**భూదాన్ పోచంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి)**

మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం 'యువ కార్నివాల్-2026' వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకాలజీ, ఏ.ఎస్.హెచ్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్ రాజేశ్వరి జాస్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ యుగంలో విద్యార్థులు మానసిక సమతుల్యతను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఏఐ, అధిక స్క్రీన్ టైమ్ ప్రభావంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫ్యాన్సీ డ్రెస్, పోస్టర్ మేకింగ్, ఫోటోగ్రఫీ, కవిత్వం తదితర పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గతుకుల రోడ్డుకు మరమ్మతు చేయాలంటూ... రంగారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర

మిర్యాలగూడ, మే 23, ( ప్రజాజ్యోతి ): నడవడానికి కూడా వీలు లేకుండా పూర్తిగా గుంతల మయమైన గూడూరు – బోటియా నాయక్ తండ రోడ్డును తక్షణమే మరమ్మతు చేయాలంటూ శనివారం మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో తండావాసులు పాదయాత్ర చేపట్టారు.

హెచ్చరించారు. బోట్యానాయక్ తండా నుండి ప్రారంభమైన పాదయాత్ర గూడూరు గ్రామం ఈదులగూడ, హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి రెవిన్యూ డివిజన్ కార్యాలయం వరకు ఆరు కిలోమీటర్లు కొనసాగింది. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఎఓ శ్రీనివాసశర్మకు




వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ తండావాసులు నిత్యం వారి అవసరాల కొరకు పట్టణానికి వస్తుంటారని రోడ్డు పూర్తిగా గుంతల మయమైనందువల్ల



రాకపోకలకు గిరిజనులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. రోడ్డు నిర్మాణం కొరకు ఆరు నెలల క్రితమే టెండర్లు ఖరారు అయినప్పటికీ సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన రోడ్డును మరమ్మత్తు చేయకపోవడం విశారకరమన్నారు. మరమ్మతు పనులు వచ్చే నెల10 వరకు పూర్తి చేయకపోతే ఆర్టీఓ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, ఎం.రవినాయక్ పరుశురాములు పట్టణ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి, టాప్రా నాయకులు నూకల జగదీష్ చంద్ర, గ్రామ సర్పంచ్ సాగర్ నాయక్, ఉపసర్పంచ్ శ్రీను గూడూరు గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, సిపిఎం నాయకులు పిల్లుట్ల సైదులు, బొంగరాల వెంకటయ్య, మేక రాంబాబు, మహిళా సమాఖ్య నాయకులు మంగా,కరీమున్నీసాబేగం తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ కే బేకరీలో కాలం చెల్లిన చెకోడీలు, డార్క్ పంటసి బిస్కెట్ ప్యాకెట్లు

### ప్రజా జ్యోతి వార్త పత్రికలో వచ్చిన కథనానికి ఎఫెక్ట్

### జిల్లా ఇన్చార్జి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి

**ఆలేరు మే 23 ప్రజా జ్యోతి**








మూడు సంవత్సరాల చిన్నారి చెకోడీలు తిని అస్వస్థకు గురైన సంఘటన ఆలేరు పట్టణంలో జరిగిన విషయం తెలుసుకొని ప్రజా జ్యోతి వార్త పత్రికలో శుక్రవారం ప్రచూరించబడగా వెంటనే స్పందించి శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టడానికి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఇన్చార్జి ఆఫీసర్ ఎన్ శివశంకర్ రెడ్డి జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని బేకరీ బాధితుల సమక్షంలో ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా ఫుడ్ పాయిజనింగ్ కు కారణమైందని అనుమానిస్తున్న చెకోడీలను పరిశీలించి గడువు తేదీ లోపల ఉన్నప్పటికీ వాటి నుండి రాసిడ్ దుర్వాసన వస్తున్నట్లు గుర్తించారు. అనంతరం అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ప్రయోగచాలకు పంపించినట్లు తెలిపారు. ల్యాబ్ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలో మొత్తం ఐదు బేకరీలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాటిలో శ్రీధర్ బేకరీ, మారుతి బెంగళూరు అయ్యంగార్ బేకరీ, కేకు హౌస్, హాస్కి బేకరీసు, బెంగళూరు అయ్యంగారు బేకరీలను తనిఖీ చేసినట్టు తెలిపారు. తనిఖీలలో కేక్ హౌస్ మారుతి బెంగుళూరు అయ్యంగారి బేకరీ మరియు శ్రీధర్ బేకరీలలో గడువుతీరిన మరియు నాసినికంగా హార పదార్థాలు గుర్తించినట్లు వెల్లడించారు. అదేవిధంగా గడువు తీరిన 47 డార్క్ ఫాంటసీ బిస్కెట్లు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటిపై ఫోటో సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్టు నిబంధనాల మేరకు సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. తనిఖీలలో స్వాధీనం చేసుకున్న సుమారు 15 కిలోల గడువు ముగిసిన మరియు కలుషితమైన ఆర పదార్థాలను అధికారుల సమక్షంలో ద్వంసం చేసినట్లు వెల్లడించారు. అనంతరం శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఆహార పదార్థాల తయారీ నిల్వ విక్రయాలలో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వ్యాపారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ గడువు ముగిసిన ఆహార పదార్థాలను వెంటనే తొలగించాలని నిలువ చేసే పదార్థాలపై తయారీ గడువు తేదీలను స్పష్టంగా ప్రదర్శించాలని పరిశుభ్రమైన వాతావరణం లోనే ఆహారం తయారీ మరియు విక్రయాలు నిర్వహించాలని వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించాలని సూచించారు. ప్రజలకు కూడా ప్యాకెట్ ఆహార పదార్థాలు కొనుగోలు చేసే ముందు తయారుచేది గడువు తేదీ తప్పనిసరిగా పరిశీలించాలని దుర్వాసన రుచి మార్పు లేదా అనుమానస్పదంగా అనిపించే ఆహార పదార్థాలను వినియోగించవద్దని సూచించారు ఫుడ్ సేఫ్టీ కి సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. వారి వెంబడి ఫుడ్ సేఫ్టీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# కౌమారంలో బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి

## – చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ

## మెప్మా ఆధ్వర్యంలో కౌమార బాలికలకు ఉచిత వైద్య పరీక్షలు

**మిర్యాలగూడ, మే 23,( ప్రజాజ్యోతి ):**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా శనివారం పట్టణం లోని బంగారుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ) ఆధ్వర్యంలో కౌమార బాలికల హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ మాట్లాడుతూ కౌమారంలో పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం వలన బాలికలు రక్తహీనత తదితర సమస్యలకు గురికాకుండా ఉంటారని అన్నారు. ప్రస్తుత సీజన్లో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో బాలికలకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సి డాక్టర్లు జానకి రాములు,







సాయికాంత్, మెప్మా సి ఓ జి . వెంకటేశ్వర్లు, యు పి ఎస్ సి సిబ్బంది సోములమ్మ, సుజాల, దేవి, నాగమ్మ, రజిత, జ్యోతి లు పాల్గొన్నారు.

# మర్రిగూడ నూతన ఎస్.ఐ రాంబాబుకు ఘన సన్మానం

**పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలి**

**బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కుమారస్వామి**

**శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తాం: ఎస్.ఐ రాంబాబు**

మర్రిగూడ, మే 23(ప్రజా జ్యోతి ):మర్రిగూడ మండల నూతన ఎస్.ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాంబాబును శనివారం మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కుమారస్వామి ఆధ్వర్యంలో నాయకులు ఎస్.ఐని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కుమారస్వామి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకూడదని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో యువతను పట్టి పీడిస్తున్న మారక ద్రవ్యాల (డ్రగ్స్, గంజాయి) రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. యువతకు వీటివల్ల జరిగే నష్టాలపై విస్తృతంగా అవగాహన




కల్పించాలని, అదేవిధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్.ఐకి విజ్ఞప్తి చేశారు. ఎస్.ఐ రాంబాబు సానుకూలంగా స్పందిస్తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గ్యార గోపాల్, బీజేపీ నాయకులు పంగ యాదయ్య, అమాంచాల దామోదర్, పంగ లక్ష్మణ్, దండేటికార్ మహేష్, వడ్డేపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవ కుటుంబానికి పరామర్శ

**ఆలేరు మే 23 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన పులిపలుపుల మహేష్ కుమారుడు రాఘవ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించే మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కళ్యాణి, పుట్ట మల్లేష్, వెంకటేష్, ఇందిరా, హరీష్, తదితరులు పాల్గొన్నారు



# గుర్తు తెలియని శవం లభ్యం

**తుంగతుర్తి, మే 23, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామ శివారు లో గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ... సాయంత్రం నాలుగు గంటలకు ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని గ్రామస్తుల ద్వారా సమాచారము రాగా అక్కడికి వెళ్లి చూడగా సుమారు 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మారోజు వీరన్న విగ్రహం క్రింద ఉన్న స్థలము (షెడ్) లో చనిపోయి ఉన్నాడు అని తెలిపారు అట్టి వ్యక్తి గురించి చుట్టూ ప్రక్కల విచారణ చేయగా ఎలాంటి ఆచూకీ లభించ లేదు.

మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించ లేదు. వెంటనే మృతుని శవమును తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చి మార్చూరి గదిలో భద్ర పరిచినాము.

మృతుడు ఆకు పచ్చ. తెలుపు రంగు గల టీ షర్టు మరియు బ్లూ గీతలు కలిగిన రంగు గల లుంగీ ధరించి ఉన్నాడు, ఎవరికైనా మృతుడి వివరాల గురించి సమాచారం తెలిసిన వెంటనే 8712686036 నెంబర్ కు తెలపాలని తెలిపారు.

# మరోసారి కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గా బోడ స్వామి..

## సత్కరించిన ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ , గుమ్మల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య..

**నల్లగొండ, మే 23,( ప్రజా జ్యోతి )**

: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గా బోడ స్వామి ని నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన రెండోసారి నియామకం కావడం గమనార్హం . శనివారం తన నియామకానికి సహకరించిన రోడ్డు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు మంత్రి క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి,నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య లను కలిశారు. ఈ సందర్భంగా వారు బోడ స్వామిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అధిష్టానం అప్పగించిన బాధ్యతలను





సక్రమంగా నెరవేర్చాలంటూ కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి మాట్లాడుతూ.. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నేను నిలబెట్టుకుంటానని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అదేవిధంగా ప్రతి ఎస్సీ కుటుంబనికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకం ఉంచి నాకు అధిష్టానం మరోసారి అవకాశం కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి రఘువీర్ రెడ్డి,లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగరి రామకృష్ణ, పెరిక హరిప్రసాద్, పెరిక అంజయ్య, కుడతాల నాగరాజు, కుడతాల నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూరియా వాడకాన్ని తగ్గించి... నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలి

నాంపల్లి,మే,23(ప్రజాజ్యోతి); ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ పరిశోధన స్థానం –కంపసాగర్ వారి సహకారంతో శనివారం మండలంలోని రైతు వేదిక నందు వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సంధ్యారాణి రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. సాగులో ఖర్చు తగ్గింపు, ప్రకృతి సంరక్షణ మరియు సుస్థిర వ్యవసాయం, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలి. అవసరమైన మేరకే రసాయనాలను వినియోగించి ప్రకృతిని రక్షించాలి. పంట మార్పిడి విధానాన్ని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలి. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలి. సాగునీటిని ఆదా చేసి భావితరాలకు నీటి వనరులను సంరక్షించాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని రైతులకు పలు సూచనలు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండారు శివ, వ్యవసాయ విస్తరణ అధికారులు కవిత, పావని, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# మర్రిగూడ నూతన ఎస్సై రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

మర్రిగూడ, మే 23(ప్రజా జ్యోతి):మర్రిగూడ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి. రాంబాబును శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా ఎస్సై రాంబాబుకు మండల టీడీపీ అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్ శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు కాపాడడమే లక్ష్యం: ఎస్సై రాంబాబు**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై బి. రాంబాబు మాట్లాడుతూ మర్రిగూడ మండల పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ప్రజలకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మండలంలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లేష్, మండల గ్రామ శాఖ అధ్యక్షులు గునుగంటి శ్రీరాములు, ఉపాధ్యక్షులు చిన్న, బీసీ సెల్ అధ్యక్షులు కాసర్ల అంజయ్య, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల మల్లేష్, నరసింహ పాల్గొన్నారు.

# కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ జీవితం ఆదర్శప్రాయం..

నూతనకల్ .. మే 23 (ప్రజా జ్యోతి):

కామ్రేడ్ గునగంటి సత్యనారాయణ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ సినియర్ నాయకులు కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ 8వ వర్ధంతి సందర్భంగా వారి స్థూపం వద్ద పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సత్యనారాయణ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని,వారు ప్రధానోపాధ్యాయులుగా పని చేసుకుంటూ ఎంతోమంది పేద విద్యార్థిని,విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకొచ్చినటువంటి గొప్ప మేధావి అని పేర్కొన్నారు. తాను ఎక్కడున్నా గానీ నిరంతరం గ్రామం,గ్రామ ప్రజల మంచి గురించి ఆలోచన చేసేవాడని,కామ్రేడ్ సత్యనారాయణ చనిపోవడం పార్టీకి,గ్రామానికి తీవ్రమైన నష్టంగా మేము భావిస్తున్నామన్నారు. సత్యనారాయణ ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకన బద్ధులై పార్టీని ముందుకు నడిపించడంలో భాగస్వామ్యం కావాలని వారు సూచించారు. ఈ కర్యక్రమంలో నాయకులు దేశోజు మధు,దగ్గుల మల్లయ్య, జటంగి వీరమల్లు,మందడి భూపాల్ రెడ్డి,కూసులింగయ్య,జటంగి సతీష్,బాణాల వెంకటరెడ్డి, ముండ్ల మల్లయ్య,పంతం శీను,కూసు రాము,కేశబోయిన మల్లయ్య, కృష్ణ, నాగరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మాచిరెడ్డిపల్లి సర్పంచ్ వడ్డే వెంకన్న**

**నాగారం మే 23 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి బస్సు సర్వీసును గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచిరెడ్డిపల్లి గ్రామం నుంచి మండల హెడ్ క్వార్టర్ అయిన నాగారం గానీ ఇటు తిరుమలగిరి గానీ వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అది గమనించిన సర్పంచ్ ఎమ్మెల్యే మందుల సామేలుకు, టిపిసిసి ఉపాధ్యక్షులు రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి విషయం తెలియజేయగానే వెంటనే డిపో మేనేజర్ తో మాట్లాడి మాచిరెడ్డిపల్లికి గ్రామానికి బస్సు వచ్చే విధంగా కృషి చేశారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ బస్సు సర్వీసును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామానికి బస్సు సర్వీస్ ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డె వెంకన్న ఉపసర్పంచ్ నాగమణి వార్డు మెంబర్లు



వడ్డే మల్లమ్మ వడ్డే కిరణ్ కుమార్ ఆకుల మల్లేష్ నాతి రాజేశ్వరి వడ్డే నాతి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డే యాదగిరి పసుపులేటి వెంకటరెడ్డి శీల లింగమల్లు శీల కృష్ణమూర్తి వడ్డే వెంకన్న వడ్డే మహేష్ యాదగిరి బూర్గుల అంజయ్య మాద సోమరాజు నాతి యాకయ్య నాతి జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకుల వద్ద దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**24 గంటల్లో చేదించిన పోలీసులు..**

**రూ2.20 లక్షల నగదు, బైక్, సెల్‌ఫోన్లతో పాటు పలు పరికరాలు స్వాధీనం..**

**బ్యాంకుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**డిఎస్పి శివరాం రెడ్డి, సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి.**

నల్గొండ టౌన్ మే 23 ,(ప్రజా జ్యోతి): జిల్లా లోని వివిధ బ్యాంకుల వద్ద ప్రజల దృష్టి మరలించి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల మూఠాను అరెస్ట్ చేసి వారి నుండి రూ. 2. 20 లక్షల నగదు, సెల్‌ఫోన్లు, బైక్ తోపాటు దొంగతనానికి పాల్పడే పలు రకాల వస్తువులను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 19న నల్లగొండలోని క్లాక్‌టవర్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ వద్ద గాదె లింగయ్య అనే రైతు ధాన్యం అమ్మిన డబ్బులను డ్రా చేసుకుని బైక్ కవర్‌లో పెట్టుకుని తన గ్రామానికి వెళ్లడానికి ద్విచక్రవాహనాన్ని తీస్తుండగా కొంతమంది వ్యక్తులు వేరే బైక్‌ను అడ్డుపెట్టి లింగయ్య దృష్టిని మరలించి రూ. 1. 50 లక్షలను కాజేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు వన్ టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీటీవీ పుటేజీ, నేరస్తుల ఫొటోల ఆధారంగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల 21న పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ సైదులు, రూరల్ ఎస్ఐ సైదాబాబు వాహనాలను తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంటాడి పట్టుకున్నట్లు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా వారు మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్‌కు చెందిన కేశవ తేజ దోక్వలగా, అతని కుమారుడు (మైనర్ బాలుడు)గా గుర్తించినట్లు తెలిపారు. వారిని పూర్తి స్థాయిలో విచారణ చేయగా 21న తేదిన నకిరేకల్ పట్టణంలోని ఒక రైతు ఎస్బీఐ బ్యాంకు నుండి రూ.ఒక లక్ష నలబై వేలు డ్రా చేసుకుని వస్తుండగా వాటిని దొంగిలించి వస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా ఈ నెల 19న నల్లగొండలో కూడా రాహుల్‌తో కలిసి లక్ష యాభై వేలు కాజేసినట్లు ఒప్పుకున్నారన్నారు. ప్రస్తుతం రాహుల్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. తక్కువ రోజుల్లో సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో బ్యాంకుల వద్ద అమాయకులను ఎంచుకుని మాయ చేసి బురిడి కొట్టించి వారి డబ్బులు కాజేస్తున్నట్లు తెలిపారు. ఇలా మక్తల్, మరికల్, నల్లగొండ వన్‌టౌన్, ఖమ్మం త్రిటౌన్, నకిరేకల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలు చేసినట్లు విచారణలో తేలిందన్నారు. బ్యాంకుల వద్ద అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు. కాగా నిందితులు పారిపోతున్న క్రమంలో సహసించి వారిని పట్టుకున్న కానిస్టేబుల్



రాజును డీఎస్పీ అభినందించారు. ఈసమావేశంలో వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్సై లు సైదులు, అదినారాయణ, లచ్చిరెడ్డి, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ సిబ్బంది రబ్బాని, రాజా, శంకర్, అజ్మల్, అంజయ్య, కిరణ్, అంజనేయులు ఉన్నారు.



# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు..

### పార్టీ శ్రేణుల సమక్షంలో క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్

### పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

### జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ

**నల్లగొండ, మే 23, (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం నల్లగొండ పట్టణం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంపు



కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్,నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్ పాల్గొని పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేదల పెన్నిధి అని కొనియాడారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం



కోసం పాటుపడతారని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం, అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలువురు కార్పొరేటర్లు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అభిమానులు, ఫ్రూట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. నల్గొండ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో మంత్రి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోగరి రామకృష్ణ పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ జడ్పీటీసీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో సీఎంకు స్వాగతం పలుకుతున్న జక్కలి ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపురం,**

మే 23, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం యాదగిరిగుట్టకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కని ఐలయ్య యాదవ్ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులు శనివారం యాదగిరిగుట్ట దేవస్థానం పరిధిలో వేద పాఠశాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జక్కలి ఐలయ్య యాదవ్ మంత్రులతో పాటు సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు.

# మే 25 ఛలో నల్గొండ

### ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృత స్థాయి సమావేశం జయ ప్రదం చేయండి

### గో టు విలేజ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం అవగాహన సదస్సు

**చండూరు మే 23(ప్రజా జ్యోతి):-**

నల్లగొండ జిల్లా చండూరు మండలం కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు అమలవుతున్న విషయం మనందరికీ తెలిసిందే. కాబట్టి ఈ సాధించుకున్న ఫలాలను మాదిగ నిరుద్యోగులు,విద్యార్థులు సంపూర్ణంగా సద్వినియోగం పరుచుకునే విధంగా మందకృష్ణ మాదిగ గో టు విలేజ్ అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈనెల 25న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ పాల్గొంటారని పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జీ నల్లగంటి రమేష్ మాదిగ సభాధ్యక్షులుగా వహించారు. ఈ కార్యక్రమానికి ఎం ఆర్ పి ఎస్ చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ స్వాగత ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు కూరపాటి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాంపల్లి మండల అధ్యక్షుడు బుషిపాక నరేష్ మాదిగ ఎంఎస్పి గట్టుప్పల్ నాయకుడు బరిగెల లింగయ్య మాదిగ, మండల అధ్యక్షుడు సాయిలు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ మాదిగ, అశోక్ మాదిగ,మహేష్ శంకర్ మాదిగ,గిరి మాది పాల్గొన్నారు.



# వి.ఓ.ఎ అక్రమాలపై చర్యలు తీసుకొని వెంటనే తొలగించాలి..

**సంఘబంధ సభ్యుల డిమాండ్..**

**అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు..**

**డిఆర్డి బిఏ పిడి శేఖర్ రెడ్డి.**

నల్గొండ మే 23, (ప్రజా జ్యోతి): వి.ఓ.ఎ.గా పనిచేసిన గనిపల్లి మాధవి అక్రమాలపై చర్యలు తీసుకొని ఆమెను విధులను తొలగించాలని పి.కె.మల్లెపల్లి గ్రామ మహిళా సంఘ బందం అధ్యక్షురా లు బాడిగ అలివేలు. ఉపాధ్యక్షురాలు పో లె జంగమ్మ డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వి.ఓ.ఎ గనిపల్లి మాధవి ని విధుల నుంచి తొలగించాలని కోరుతూ చింతపల్లి మండలం పి.కె. మల్లెపల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు శనివారం డి ఆర్ బి ఓ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో వి.ఓ.ఎ.గా పనిచేసిన గనిపల్లి మాధవి అక్రమాలపై గ్రామ కమిటీల ఆధ్వర్యంలో వి.ఓ.ఎ.మీద వచ్చిన ఆరోపణలు ఈనెల 18న నిరూపణ చేయడం జరిగిందని తెలిపారు. దీంతో గ్రామమహిళా సంఘసభ్యులు, లీడర్లు ఆమెనువిధులను తొలగించి తక్షణమే ఆమె చేసినటువంటి అక్రమ వసూళ్ళను రికవరీ జరగాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాల సభ్యులు, లీడర్ల నుండి అక్రమంగా వసూలుచేసిన డబ్బులను రికవరీ చేసి, ఆమె స్థానంలో మరో వి.ఓ.ఎ.ని నియమించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తుడు కోట్ల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. మా గ్రామంలో వి.ఓ.ఎ.గా పనిచేసిన గనిపల్లి



మాధవి అక్రమాలపై గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 18న గ్రామసభ నిర్వహించి ఆమెనువిధులను తొలగించాలని ఆమె చేసినటువంటి అక్రమ వసూళ్ళను రికవరీ జరగాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. తీర్మానం జరిగిన పై అధికారులు ఆమెకు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన డిఆర్డి బిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ కమిటీలలో తీర్మానం జరిగితే కచ్చితంగా ఆమెని విధుల నుంచి తొలగిస్తామని, అక్రమాలకు పాల్పడినట్టు రుజువైతే ఆమెపై క్రిమినల్ కేసులు పెట్టి డబ్బులను రికవరీ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం మహిళలు, గ్రామ నాయకులు కొప్పోలు అమర్నాథ్ గౌడ్. దార్ల రాజు శ్యాంసుందర్, పూల నరేష్, వెంకటయ్య, గనిపల్లి వెంకటేష్, దార్ల శేఖర్, ముచ్చర్ల నరేష్, దార్ల ప్రభాకర్జి జేల్లా అరవింద్, పబ్బు శ్రీకాంత్ తదితరులున్నారు.



# మినిస్టర్ క్వార్టర్స్‌లో కోమటిరెడ్డి బర్త్‌డే వేడుకలు..

**బోకే అందజేసి మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి..**

**మంత్రి కోమటిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మేయర్, డిప్యూటీ మేయర్..**

**నల్గొండ మే 23, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి ని కలిసి బోకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రష్ అలీ అమేర్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు మంత్రిని కలిసి బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# పంట వ్యర్థాలు కాల్చరాదు

## వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి

**పాలకవీడు, మే 21(ప్రజా జ్యోతి ):**

మండల వ్యాప్తంగా పంట కోతల తర్వాత మిగిలే వరి గడ్డి వ్యర్థాలను పొలాల్లో కాల్చడం వల్ల తీవ్ర నష్టాలు జరుగుతాయాని ,మండల వ్యవసాయ అధికారి బి. కళ్యాణ్ చక్రవర్తి తెలియజేస్తున్నారు. పంట వ్యర్థాలు కాల్చడం వల్ల భూసారం దెబ్బతినడమే కాక, భారీగా వచ్చే పొగ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో వీటిని కాల్చవద్దని, చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్, వ్యవసాయ శాఖలు హెచ్చరిస్తున్నాయి. పంట అవశేషాలను



తగలబెట్టడం వల్ల మట్టిలోని నత్రజని, ఫాస్పరస్, పొటాష్ వంటి ముఖ్యమైన పోషకాలు, సూక్ష్మజీవులు పూర్తిగా నశించిపోతాయని, పొలాల నుండి వచ్చే దట్టమైన పొగ వల్ల రోడ్డుపై వాహనదారులకు కనిపించక ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతాయాని అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరం. వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల గాలి కలుషితమై ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని, వ్యర్థాలను కాల్చేయడానికి బదులుగా రోటవేటర్, ఇతర పరికరాల సహాయంతో వాటిని భూమిలోనే కలియదున్నాలని, దీనివల్ల భూమికి సహజ సేంద్రియ ఎరువు లభిస్తుంది. బయో- డికంపోజర్లు: వ్యవసాయ అధికారులు సూచించే సూక్ష్మజీవుల ద్రావణాలను (డీకంపోజర్లు) వాడటం ద్వారా గడ్డి త్వరగా కుళ్లిపోయి మంచి ఎరువుగా మారుతుందని అన్నారు.

# నీచ రాజకీయాలు జగన్‌కు అలవాటే

**తండ్రి శవం ఉండానే సిఎం కోసం పైరవీ**

**ఐదేళ్ల పాలనలో ఎపిని భ్రష్టు పట్టించిన ఘనుడు**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు**

**అమరావతి,**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ది కోసం ఎంతటి నీచానికైనా దిగుతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత తండ్రి మరణాన్ని సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం జగన్‌కే చెల్లిందని, ఆయన వైఖరి అత్యంత బాధాకరమని విమర్శించారు. అమరావతిలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జగన్ గత ఐదేళ్ల పాలనపై, ఆయన రాజకీయ శైలిపై నిప్పులు చెరిగారు. తండ్రి చావును కూడా రాజకీయ ప్రయోజనాలకు జగన్ వాడుకోవటం బాధాకరం. 5ఏళ్లు సీఎంగా ఉండి తండ్రి, బాబాయ్ హత్యపై అనుమానాలు ఎందుకు నివృత్తి చేయలేదు. అధికాకంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి, ఇప్పుడు అధికారం పోయేసరికి ప్రజల్లో సానుభూతి కోసం 'బీద ఏడుపులు' ఏడవడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందే ఆలోచనలు విరమించుకుని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యమైతే జగన్ కే మంచిది. జగన్ పరిపాలన, అరాచకాలను అసహ్యించుకునే.. 2024 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలు నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాలకూ ఉపయోగపడేలా ఉంటాయి. మూడు రాజధానులంటూ ప్రజల్లో తిరస్కరణకు గురయ్యారు.. ఇప్పుడు అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక మావిగన్ అంటూ వితండవాదం చేస్తున్నారు. రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకూ నష్టం చేసే నిలకడలేని జగన్ మాటలను ఎవరూ విశ్వసించరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అమరావతి నిర్మాణంతో జగన్ తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

# వడదెబ్బకు వంట మాస్టర్ మృతి

**మిర్యాలగూడ,మే 23, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణం 29వ వార్డుకి చెందిన షేక్ ఇస్మాయిల్(38) వంటల మాస్టర్ శనివారం మృతి చెందారు. వడదెబ్బతో తీవ్ర అస్వస్థకు గురైన ఇస్మాయిల్ చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతుడికి ఒక పాప,బాబు ఉన్నారు . తీవ్రమైన ఎండ వేడి, వడగాలుపులతో మిర్యాలగూడలో ఎండలుమండిపోతుందటంతో బజార్లు నిర్మానుష్యమయ్యాయి. రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేద అయిన ఇస్మాయిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మిర్యాలగూడ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజహరుద్దీన్ కోరారు.



# 2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీ

## అటవీశాఖకు టార్గెట్ విధించిన డిప్యూటి సిఎం

**అమరావతి**

అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.5 కోట్ల విత్తన బంతులను పంపిణీ చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వీటి తయారీ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖపై పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో నిర్వహించనున్న విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాకాల సీజన్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. జులై, ఆగస్టు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా విత్తన బంతులను విస్తారంగా చల్లడానికి అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఇందుకోసం మూడు రకాల ప్రత్యేక పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. నేరుగా చల్లడం, అత్యాధునిక డ్రోన్ సాంకేతికతను వినియోగించడం, చేతులతో నాటడం చేయాలని ఆయన పేర్కొన్నారు. అడవుల్లో జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, స్వచ్ఛమైన, పచ్చని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం ఈ హరిత ఉద్యమ ప్రధాన లక్ష్యమని పవన్ చెప్పుకొచ్చారు. విత్తనం చల్లే ప్రతి విత్తన బంతి.. మన భవిష్యత్తుకు ఇచ్చే ఒక నమ్మకమైన హామీగా మారాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే తరాల కోసం ఆంధ్రప్రదేశ్‌ను మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా, సుస్థిరంగా మార్చేందుకు మనమంతా చేతులు కలపాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# ఎవరెస్ట్ పర్వాతారోహణలో విషాదం

**కిందకు వస్తున్న క్రమంలో ఇద్దరు భారతీయుల మృతి**

**న్యూఢిల్లీ,**

ఎవరెస్ట్ పర్వత శిఖరంపై విషాదం చోటుసేసుకుంది. పర్వతారోహణ ముగించుకుని కిందకు దిగివస్తుండగా ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్టు నేపాల్ అధికారులు ప్రకటించారు. మృతులను అరుణ్‌కుమార్ తివారీ, సందీప్ అరేగా గుర్తించారు. ఎవరెస్ట్ శిఖరం దిగుతుండగా సందీప్ అరే తీవ్రంగా అలసిపోయారని, ఆయనను కాపాడేందుకు గైడ్స్ ప్రయత్నించినప్పటికీ ప్రాణాలను కాపాడలేకపోయారని ఎక్స్‌పెడిషన్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ సెక్రటరీ జనరల్ రిషి భండారి తెలిపారు.